

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి
గురువారం 3 జులై 2025 పేజీలు 8

# తహసీల్ కార్యాలయంలో ఉద్యోగుల ఇష్టారాజ్యం

- పైరవికారులకు పనులు, ప్రజలకు తిప్పలు
- సమయపాలన పాటించరు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ తహసిల్ కార్యాలయంలో ఉద్యోగులది ఇష్టారాజ్యంగా మారింది. సమయపాలన పాటించరు, వచ్చే ప్రజలకు సకాలంలో పనులు చేయరు, అడిగినదానికి సమాధానం ఇవ్వరు. ఒక్క పని కోసం రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం ఇక్కడ ఆనవాయితీగా మారింది. సిస్టం పనిచేయడం లేదని, ఆన్లైన్ పనిచేయడం లేదని, ఒక్కొక్కరిది కాదు అన్నీ కలిపి అని మరి ఒకసారి మరొక పర్యాయం ఇలా ఉంటే సాకులు చెబుతూ ప్రజల్ని కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం ఇక్కడి ఉద్యోగులకు షరా మామూలుగా మారింది. ప్రభుత్వ కార్యాలయాలలో సిబ్బంది సమయపాలన పాటించాలనే కలెక్టర్ ఆదేశాలను ప్రభుత్వ ఉద్యోగులు తుంగలో తొక్కుతున్నారు. కలెక్టర్ ఆదేశాలు తమకేమిపట్టనట్లుగా జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో సిబ్బంది బుధవారం తమ ఇష్టారీతీగా వ్యవహరిస్తు ఉదయం 11గంటలయిన రాకపోవడంతో పలు పనుల కోసం వచ్చే ప్రజలు ఎదురుచూస్తూ కూర్చవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా పాలనలో రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు కొత్తకార్డుల మంజూరి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మ కంగా పరితగతిన ఆన్లైన్ చేయాల్సిన పనులను పక్కన పెడుతూ ప్రజల్ని కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ ప్రభు త్వానికి స్థానిక ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తెచ్చేలా ఎంతోకా లంగా ఇక్కడ పాతుకు పోయిన కొందరు ఉద్యోగులు గత ప్రభుత్వ వాసనాలను వదులుకోవడానికి ఇష్టపడడం లేదని, గత ప్రభుత్వంలో పైరవీకారులుగా ఉన్నవారికి మాత్రమే పనిచేస్తూ నేరుగా వచ్చే సామాన్య ప్రజలను లెక్కచేయడం లేదన్న ఆరోపణలు సైతం వెలువెత్తుతున్నాయి. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది తమ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నా రనే ఆరోపణలు చాలారోజులుగా ఉన్నాయి. గతనెల రోజుల నుండి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుండటంతో ఎమ్మార్వో కార్యాలయానికి పలు పనుల కోసం వచ్చే ప్రజలు తమ పనులు కాకపోవడంతో ఇబ్బందులుపడ్డారు. రెవిన్యూ సదస్సులు పూర్తయినప్పటికి కార్యాలయసిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో పనులు నెమ్మదిస్తుండటంతో ప్రజలు తమ పనుల కోసం ప్రతిరోజు ఎమ్మా ర్వో కార్యాలయానికి రావాల్సిన దుస్థితి నెలకొనింది. కార్యాలయం లో కొందరు సిబ్బంది రాజకీయపార్టీల నాయకులతో పాటు పలుకు బడి ఉన్న వారి పనులు త్వరగా పూర్తి చేస్తుండటంతో సామాన్య ప్రజలు తమ పనులు కాకపోవడంతో భాదపడుతూ చూస్తున్నారే తప్పా వారిని ప్రశ్నిస్తే పరిస్థితి లేకుండా పోయింది.

మిగతా 2లో

# ఆర్ఐస్టోర్, ఎంటి సెక్షన్ ఆఫీస్‌లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని ఆర్‌ఐ. స్టోర్‌ను, ఎంటి సెక్షన్ ఆఫీస్, స్టోర్‌రూమ్‌లను బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పలు సూచనలు చేశారు. స్టోర్‌లోని వస్తువులను అన్ని క్రమ పద్ధతిలో ఉంచాలని, 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. పోలీసుల సంక్షేమం కొరకు వచ్చే వస్తువులను అందరికీ లిస్ట్ ప్రకారం ఇవ్వాలని వాటి రికార్డ్స్ మెయింటైన్ చేయాలని ఎస్పీ తెలిపారు. అలాగే భవిష్యత్తులో స్టోర్ నిర్వహణ మరింత పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవా లని స్పష్టం చేశారు. ఉపయో గంలో లేని వస్తులని, ఫర్నిచర్‌ని వేలం వేయాలని సూచించారు. అనంతరం పోలీసు మోటర్ ట్రాన్స్పోర్ట్ సెక్షన్‌ను తనిఖీ చేసి, పోలీసు వాహ నాలకు సంబంధించిన అన్ని రికార్డులను ప్రతిదీ ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. స్టోర్ నిర్వహణ పద్ధ తులు సుద్ధిగా ఉండాలని తెలిపారు. వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని సూచించారు ప్రతి వాహనానికి సంబంధించిన స్పేర్ వస్తువులను జాగ్రత్తగా ఉంచి అవసరమైన వాహనా లకు పార్ట్స్ మార్చాలని తెలి పారు. మెకానిక్, డ్రైవర్స్, స్టాఫ్ అందరు బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రతి వస్తువుకు సంబంధించిన విషయాలను, సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. అన్ని పోలీస్ స్టేషన్లోని నిరుపయోగంగా ఉన్నా వాహనాలను, పాత వాహనాలను త్వరలో వేలం వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నరసిం హ,ఆర్ ఎస్సై శివశంకర్, స్టోర్ ఇంచార్జ్ ఏ ఆర్ ఎస్సై శంకర్ జి, రైటర్ నరేష్ లో ఉన్నారు.

# జూరాల ప్రాజెక్టుకు క్రమంగా తగ్గుతూ వస్తున్న వరద ప్రవాహం

- 67 వేల క్యూసెక్కుల ఇన్ఫ్లో



**ధరూర్ మేజర్ న్యూస్:** మండలపరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం క్రమంగా తగ్గుతూ వస్తుంది. ఎగువ వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరద ప్రవాహం కూడా తగ్గుతూ వస్తుంది. జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం 7,060 టిఎంసిల నీటినిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టుల్లోకి 67,000 క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తుండగా 5 గేట్ల ద్వారా 32,650 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 31,386 క్యూసెక్కుల నీటిని, బీమా లిఫ్టు 1 ద్వారా 650 క్యూసెక్కుల నీటిని, కోయిల్ సాగర్ లిఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాలువ ద్వారా 550 క్యూసెక్కుల నీటిని కుడి కాల్వ ద్వారా 280 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని సమాంతర కాలువ ద్వారా 450 క్యూసెక్కుల నీటిని బీమా లిఫ్టు 2 ద్వారా 750 క్యూసెక్కుల నీటిని 42 క్యూసెక్కుల నీటిని మొత్తం 66, 317 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

## నాలుగున్నర కోట్ల మూఢ నిధులను మహబూబ్‌నగర్‌కు

# మళ్లించిన ఘనత లక్ష్మారెడ్డిదే...?



మోతీ ఘనపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

- అభివృద్ధి చేసే వాళ్లను ప్రశ్నించడం కాదు..అభివృద్ధి చేయని వాళ్ళని ప్రశ్నించండి
- మోతిఘనపూర్ గ్రామ ప్రజలను సూచించిన ఎమ్మెల్యే
- లేఖలు రాసినంతమాత్రాన బనకచర్ల ఆగదు...!
- చంద్రబాబు కోవర్టులకు కాంట్రాక్టులు కరెంటు కట్ చేయండి
- కోవర్టులను టైట్ చేస్తే వాళ్లే బాబు కాళ్లు పట్టుకొని బనకచర్ల ఆపిస్తారు
- మంత్రి ఉత్తమ్‌కు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సూచన
- యాభై లక్షల మూఢ నిధులతో మోతిఘనపూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



పాఠశాల విద్యార్థువి గార్డ్ కంపెనీ సిబ్బందిని అభినందిస్తున్న ఎమ్మెల్యే

**బాలానగర్, మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రాంతానికి శాపంగా మారనున్న ఏపీ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలంటే లేఖలు రాసినంతమాత్రాన సరిపోదని, తెలంగాణలో ఉన్న చంద్రబాబు కోవర్టులను టైట్ చేస్తేనే ఆ ప్రాజెక్టు ఆగే అవకాశం ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాష్ట్ర సాగునీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి సూచించారు. బాలానగర్ మండలం మోతీఘనపూర్ గ్రామంలో బుధవారం 50 లక్షల ముడా నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలకు శంఖు స్థాపన చేసారు. ఈసందర్భంగానే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కోవర్టులు తెలంగాణలో ఉన్నారని తెలంగాణలో పెద్ద కాంట్రాక్టులన్నీ వాళ్లే చేస్తున్నారని ? చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాలు, రోడ్డు కాంట్రాక్టులు, హైదరాబాద్ లో దందాలు కూడావాళ్లే చేస్తున్నారని పేర్కొన్నారు.

మిగతా 2లో

## ఉద్యోగుల ఇష్టారాజ్యం

(మొదటిపేజీ తరువాయి)

ఎవరైనా తమ పనులు చేయాలని ప్రశ్నిస్తే ఏదో ఒక కొర్రి పెడుతూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు ఎమ్మార్వో కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించి సామాన్య ప్రజలకు త్వరగా పనులు అయ్యే విధంగా చూడాలని కోరుతున్నారు. బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో అధికారులు లేకపోవడంతో అక్కడికి పనుల కోసం వచ్చిన ప్రజలు ఖాళీగా ఉన్న అధికారుల కుర్చీల వీడియోలు తీసి సామాజిక మాధ్యమాలలో పోస్టు చేయడంతో వైరల్‌గా మారింది.

## హకీంపేట క్రీడా పాఠశాలకు ఎంపికైన మల్దకల్ విద్యార్థి



**మల్దకల్ మెజర్ న్యూస్:** మండ లకేంద్రం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లకు చెందిన విద్యార్థి కె.అభిరామ్ %/శీ% కుమ్మరి నరసింహులు హకీంపేట క్రీడా పాఠ శాలకు బుధవారం ఎంపిక కావడం జరిగిందని ఎంఈఓ సురేష్ తెలిపారు. విద్యార్థిని, విద్యార్థి తల్లిదండ్రులను మండల విద్యాశాఖా ధికారి ఈ సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రిజ్వాన, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సుహాసిని, బజారన్న తదితరులు పాల్గొన్నారు.

## నీటి కాలుష్యాన్ని అరికట్టండి

### - ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల తయారీ వద్దు
### - జిల్లా కలెక్టర్‌ను కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** పవిత్రమైన వినాయక చవితి సందర్భంగా నిమజ్జనం పేరుతో నీటి వనరులు కాలుష్యం అవుతున్నాయని, తద్వారా జీవకోటికి ముప్పు వాటిల్లుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఏ సంజీవ్ ముదిరాజ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో గణేష్ విగ్రహాలను తయారుచేయడాన్ని అడ్డుకోవాలని కోరారు. విగ్రహాల తయారీలో ప్రాణాంతకమైన కెమికల్స్ సీసం, మెర్క్యూరీ, కాడ్మియం వంటివి వాడుతున్నారని, వాటి వాడకం వల్ల మనుషులతో పాటు జంతు జీవరాశి ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. వినాయక ప్రతిమలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్స్ తో తయారు చేసి చెరువులు, కుంటలు, నదులు, రిజర్వాయర్లలో నిమజ్జనం చేయడం ద్వారా చేపలు మృత్యువాత పడటంతో పాటు వన్యప్రాణులు, జంతువుల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. నీటి వనరులపై ఆధారపడి జీవిస్తున్న మత్స్య కార్మికుల బతుకులు ఎండమావిగా మారుతున్నాయని, తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. నీటి కాలుష్యంతో పాటు భూమి, గాలి కాలుష్యమై మనిషి మనుగడకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడేలా వినాయక చవితికి ముందే ప్రజలకు అవగాహన కల్పించి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలను తయారు చేయకుండా నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. మట్టి వినాయకులను తయారు చేసి సాధారణమైన కలర్లను వాడేలా అవగాహన కల్పించాలని కోరారు. మట్టి వినాయకులను తయారుచేసి నిమజ్జనం చేసేలా యువజన సంఘాలు, ప్రజా సంఘాలను చైతన్య పరచాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల ద్వారా కలిగే నష్టాన్ని ఎన్జీవోలు, కుల సంఘాల నాయకులు, విద్యాసంస్థల ద్వారా అవగాహన కల్పించాలని కోరారు. నీటి వనరుల కాలుష్యాన్ని నివారించే ఉద్యమంలో యువతను భాగస్వాములను చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి గంజి ఆంజనేయులు, ఉమ్మడి జిల్లా మత్స్య కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోనెల శ్రీనివాసులు, హన్వాడ మండల పండుగ సాయన్న కమిటీ ఉపాధ్యక్షుడు బాలు ముదిరాజ్ పాల్గొన్నారు.

# పెద్దమందడి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల కృషి వల్ల గత సంవత్సరం కంటే గణనీయంగా పెరిగిన అడ్మిషన్లు



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెద్దమందడి అధ్యాపకులు అందరూ నిర్విరామంగా కష్టపడుతూ ప్రతి గ్రామాన్ని ఇంటింటికి తిరుగుతూ అడ్మిషన్ కోసం కష్టపడడంతో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 30% అడ్మిషన్లు అధికంగా అయ్యాయని అధ్యాపకులు తెలియజేశారు బుధవారం రోజు వర్షాలను సైతం లెక్కచేయకుండా మండలంలోని ప్రతి గ్రామ గ్రామాన్ని జల్లెడ పట్టి అధ్యాపకులు అడ్మిషన్ ప్రక్రియను వేగవంతం చేయగా గత సంవత్సరం అడ్మిషన్ల సంఖ్య కంటే ఈ సంవత్సరం మొదటి సంవత్సరం అడ్మిషన్ల సంఖ్య 30 శాతం విద్యార్థులు అధికంగా అడ్మిషన్ తీసుకున్నారని పెద్దమందడి ప్రభుత్వ కళాశాలలో సకల సౌకర్యాలు విశాల వాతావరణం నాణ్యమైన విద్య బోధన ఉచిత పాఠ్య పుస్తకాలు సృజనాత్మక విద్యాబోధన సువిశాలమైన ఆటస్థలం ప్రకృతిలో ఆకుపచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో గ్రామ ఊరు బయట కళాశాల ఉండటంతో కళాశాల స్పెషల్ అట్రాక్షన్‌గా ఉంటుందని విద్యార్థు ఎలాంటి సౌండ్ పొల్యూషన్ కూడా ఉండదని సకల సౌకర్యాలు ఉండడం వల్ల అడ్మిషన్లు తీసుకోవడానికి విద్యార్థులు ముందుకు వస్తున్నారని తెలిపారు ఈరోజు అడ్మిషన్ లైవ్ లో భాగంగా దొడగుంటపల్లి బలిజపల్లి మరియు జంగమయ్యపల్లి గ్రామాలలో అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సంవత్సరం కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పెరగడంతో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర బృందం చాలా సంతోషం వ్యక్తం చేశారు కళాశాల సమిష్టి కృషితో ఈ విజయం సాధ్యమైందని కళాశాల టీం ఆనందం వ్యక్తం చేశారు.

## కొత్త రేషన్ కార్డులు ఇచ్చేదెప్పుడు..?

### - బీజేపీ మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు



**కృష్ణ మేజర్‌న్యూస్:** కొత్త రేషన్ కార్డుల జారీకి ఇప్పటివరకు మోక్షం లభించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కొత్త కార్డులను జారీ చేయడం లేదని. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని బీజేపీ మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పత్రిక సమావేశంలో మాజీ అధ్యక్షులు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం ఆశావహులు ఆవురావురంటూ ఎదురు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ సర్కార్ కొత్త రేషన్ కార్డులను జారీ చేయకుండానే నెట్టుకొచ్చింది. కనీసం మార్పులు చేర్పులకు కూడా అవకాశమివ్వకుండానే గడిపేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎప్పుడు ఎప్పుడు కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తారు అని ఆశావహులు ఆశగా ఎదురుచూస్తున్నారని వాపోయారు. తొలుత ప్రజాపాలన ద్వారా ఆ తర్వాత గ్రామ, వార్డు సభల ద్వారా దరఖాస్తులు స్వీకరించి మీ సేవలో అర్జీలు పెట్టుకోవాలని సూచించడంతో వేల సంఖ్యలో దరఖాస్తులు తీసుకున్నారు. ఇలా ఒక్కొక్కరి నుంచి పలుమార్లు దరఖాస్తులు స్వీకరించి విచారణ చేసినప్పటికీ మండలంలో కార్డుల పంపిణీకి మాత్రం మోక్షం కాలేదని మండిపడ్డారు. దీంతో కుటుంబాలు వేరుపడిన వారితో పాటు కొత్తగా వివాహం చేసుకున్న వారు కొత్త కార్డులు, పిల్లల పేర్ల కోసం అర్జీ పెట్టుకున్న ఫలితం లేకపోవడంతో వేలాది మంది నిరుపేదలు ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్రంలో అమలయ్యే చాలా ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డు ప్రామాణికం ఉండటంతో ఆశావహులు వీటి కోసం నిరీక్షిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అమలు కానీ హామీలు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ నెంబర్ వన్ అని మాజీ అధ్యక్షులు విమర్శించారు.

# నేడు పియుకు తెలంగాణ విద్యా కమిషన్ రాక

### - రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** బుధవారం పాలమూరు యూనివర్సిటీ పరిపాలన భవన్ లో మీడియా సమావేశం లో రిజిస్ట్రార్ పూస రమేష్ మాట్లాడుతూ,నేడు పీయూకు మొట్టమొదటి సరిగా తెలంగాణ విద్యా కమిషన్ వస్తుందని, ముఖ్య అతిథులుగా కమిషన్ ఛైర్పర్సన్ ఆకునూరి మురళి, ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ ,రానున్నారని, అతిథిలు గా కమిషన్ సభ్యులు, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా కమిషన్ మన యూనివర్సిటీకి వస్తుందని, పబ్లిక్ హియరింగ్ (ప్రజా విచారణ) లో విద్యా రంగంలో ప్రజాభిప్రాయాలను, అంచనాలను, సూచనలను స్వీకరిస్తుందని, పాఠ్య ప్రణాళిక, బోధన లో లోపాలను వివిధ వర్గాల నుంచి సేకరించి రిపోర్ట్ రూపం లో కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని అన్నారు.మీడియా సమావేశంలో ప్రిన్సిపాల్స్ డా కరుణాకర్ రెడ్డి, డా రవికాంత్ పాల్గొన్నన్నారు.

## మళ్లించిన ఘనత లక్ష్మారెడ్డిదే...?

(మొదటిపేజీ తరువాయి)



వి గార్డ్ కంపెనీ సిబ్బందిని అభినందిస్తున్న ఎమ్మెల్యే

"ఆ కోవర్టులకు మొత్తం నల్లా కలెక్షన్లు కట్ చేయండి, కరెంటు కనెక్షన్లు కట్ చేయండి, ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఒక్క రుపాయి లేకుండా వాళ్లను కట్ చేయండి.." అని సూచించారు. అప్పుడు వాళ్లే వెళ్లి చంద్రబాబు కాళ్లు పట్టుకొని బనకచర్ల బంద్ చేయిస్తారని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మంచిగ చెబితే ఆంధ్రోళ్లు వినరని ఈ పని చేస్తే వారం రోజుల్లో బనకచర్ల బంద్ అవుతుందని చెప్పారు. తాను ఈ విషయంగా చేస్తున్న సూచనను గమనించాలని మంత్రి ఉత్తమ్‌ను కోరారు.

● మేము చేసిన అభివృద్ధికి మోతీఘనపూర్ గ్రామమే సాక్ష్యం: గత పది ఏళ్లలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మీ గ్రామానికి ఏం చేసారో ప్రజలు ఆలోచించుకోవాలని అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా మోతీఘనపూర్ గ్రామస్తులను కోరారు. మోతీఘనపూర్ ను అభివృద్ధి చేయకపోగా ఈ గ్రామానికి రావాల్సిన 4.50 కోట్ల మూడా నిధులు మహబూబ్‌నగర్‌కి మళ్లించారని ? విమర్శించారు. తనకు మోతీఘనపూర్ గ్రామంతో అనుబంధం ఉందని అందుకే అభివృద్ధి పనుల్లో ఈ గ్రామానికి ప్రాధాన్యత ఇస్తున్నానని తెలిపారు. అందులో భాగంగానే ఈ రూ 50 లక్షల నిధులు సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ కోసం మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు గ్రామంలో 3 కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వ 10 ఏళ్ల హయాంలో ఒక్క ఇందిరమ్మ ఇళ్లయినా, రేషన్ కార్డు అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో 28 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసామని, అవసరమైతే ఇంకా 15 ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు 157 కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరయ్యాయని వెల్లడించారు. మోతి ఘనపూర్ గ్రామ పరిధిలోని వి గార్డ్ బ్యాటరీ కంపెనీ సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.25 లక్షలు పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి ఇచ్చామని గుర్తు చేశారు. మోతీఘనపూర్ గ్రామాన్ని చూస్తే పదేళ్ల లో లక్ష్మారెడ్డి చూపిన నిర్లక్ష్యం, తాను సంవత్సరం కాలంలో నేను చేసిన అభివృద్ధి ఏమిటో అర్థమౌతుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, నందీశ్వర్, నరసింహారెడ్డి, అరుణ్ కుమార్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, వి గార్డ్ కంపెనీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గిరిజనులకు పండ్ల మొక్కలు పంపిణీ



**లింగాల, మేజర్‌న్యూస్:** కోనేరు సంస్థ ఆధ్వర్యంలో లింగాల మండలంలోని వడ్డె రాయవరం, అవసలికుంట, కొత్త కుంటపల్లి, అప్పాయిపల్లి బల్మూరు మండలంలోని అంబగిరి గ్రామాలలోని ఆదివాసి చెంచు గిరిజన కుటుంబాలకు పండ్ల మొక్కలు జామ, నేరేడు, నిమ్మ, మామిడి మరియు ఉసిరి మొక్కలను ఆయా గ్రామాల చెంచు ప్రగతి సేవా కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ పెద్దులయ్య మాట్లాడుతూ ఆదివాసి చెంచు గిరిజనులకు ఆహార ధాన్యాల పంటలు, కూరగాయలతో పాటు పండ్ల మొక్కలను సాగు చేసుకుని ఆర్థికంగా మరియు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ మొక్కలను పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల చెంచు ప్రగతి సేవా కేంద్ర కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌లను సందర్శించిన బీఆర్ఎస్వీ నాయకులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు బుధవారం రేవల్లి మండలంలో గల హై స్కూల్స్ ను బీఆర్ఎస్వీ నాయకులు సందర్శించడం జరిగింది.విద్యార్థులను మధ్యాహ్నం భోజనం గురించి, పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ప్రభుత్వం నుండి దుస్తువులు, పాఠ్యపుస్తకాలు సరిగ్గా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం హైస్కూల్ లకు మధ్యాహ్నం భోజనం కొరకు పంపిణీ చేయవలసిన బియ్యాన్ని ఇంకా పంపిణీ చేయకపోవడంతో, స్కూల్ లలో ఉన్న గత సంవత్సరం సంబంధించిన బాగాలేని బియ్యాన్ని వండి విద్యార్థులకు నాణ్యత లేని భోజనం పెట్టడం జరుగుతుందని చెప్పారు,ఇకనైనా విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలని చెప్పారు. స్కూల్‌లలో కొన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేరని విద్యార్థులు తెలియజేయడం జరిగింది, అలాగే గత ప్రభుత్వం మన ఊరు మనబడి పథకంలో మంజూరు అయినా స్కూల్లో పనులను నిలిపివేసి,ఈ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా కొత్త పనులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు, ఈ విధంగా చేయడం ద్వారా పాత పనులన్నీ అలాగే పెండింగ్లో ఉన్నాయి, వాటిని త్వరగా పూర్తి చేయాలి, ఈ సమస్యలన్నీటిని వీలైనంత త్వరగా ప్రభుత్వం పరిష్కరించాలని లేదంటే మునుముందు విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు, పాఠశాలను సందర్శించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, లక్ష్మణ్ గౌడ్, శివప్రసాద్ బానుప్రకాష్,సాయికుమార్ చారి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**కృష్ణ మేజర్‌న్యూస్:** విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మండలవిద్యాధికారి నిజాముద్దీన్ అన్నారు. బుధవారం మండలంలోని హిందూపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్ టెస్ట్, బడి బాట కార్యక్రమంలో భాగంగా నమోదైన పిల్లల సంఖ్య గురించి ప్రధానోపాధ్యాయులు అఖిల్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ మాట్లాడుతూ మెనూ ప్రకారం ప్రతిరోజు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, అదేవిధంగా వంట చేసేపరిసరాలు పరిశుభ్రతను తప్పక పాటించి భోజనాన్ని రుచిగా వండాలని పలు సూచనలు సలహాలు సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్ని వారితో కలిసి ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజనం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం పై ఎంఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాకాలం వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలని సూచనలు సలహాలు ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అఖిల్ కుమార్,ఉపాధ్యాయులు హనుమదాస్, ఉమేష్, శరణప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఉపకరణాల దరఖాస్తు గడువు పెంపు

నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్: దివ్యాంగులు సహాయ ఉపకరణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకునే గడువు ఈ నెల 5వ తేదీ వరకు పొడగించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ సంచి త్ గంగ్వార్ ఒక ప్రకటనలో తెలిపారు.పొడిగించిన గడువుఅవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకుని దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

# పాలెం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా టీకాల అధికారి డాక్టర్ రవి నాయక్

**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని పాలెం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తో కలిసి జిల్లా టీకాల అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణీ స్త్రీలు పిల్లల కు వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో అందుతున్నావా లేవా అని తెలుసుకోవడం జరిగింది. రికార్డులను పరిశీలించారు అదేవిధంగా షుగర్ బిపి పేషెంట్లకు అందుతున్న సేవలు గురించి ఆరా తీశారు. అదేవిధంగా స్టాప్ డయేరియా క్యాంపెయిన్ 2025 గురించి ఆరా తీశారు జూన్ 16 నుండి జులై 31 వరకు నిర్వహించే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా 0 నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ముందస్తుగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లను %ఊ% 14 జింక్ మాత్రలను అందజేయాలని సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్య ఉప కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ జింకు కారణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా 10 నుండి 12 కుటుంబాలను ఒక దగ్గర సమావేశపరచి డయేరియా నివారణ పరిశుభ్రమైన నీరు చేతుల పరిశుభ్రత ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేసే విధానం వయస్సును బట్టి ఎంత పరిమాణం ఇవ్వాలో ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాల్లో మరియు పాఠశాలల్లో కళాశాలలో హ్యాండ్ వాష్ డిమానిస్ట్రేషన్ చేసి చూపించాలని తెలియజేశారు. బహిరంగ మలవిసర్జన నష్టాలు



వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించవలసిన ఆవశ్యకత గురించి అవగాహన కలిగించాలని సూచించారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక గారు మాట్లాడుతూ విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు ముఖ్యంగా వర్షాకాలంలో నీటి వల్ల వచ్చే టైఫాయిడ్ జాండీస్ నీల విరేచనాల గురించి వివరించారు. మరియు దోమల వల్ల కలిగే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా మెదడువాపు వ్యాధులు వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత కాపాడుతూ ప్రతి ఒక్కరూ సుఖమయ జీవితం గడపాలని తెలిపారు ప్రతి శుక్రవారం పొడి దినం (డ్రై డే) ప్రతి ఒక్కరూ నిర్వహించాలని సూచించారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీహెచ్ఓ బాదం రాజేశ్వర్ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఏఎన్ఎం గజవర్ధనమ్మ మల్లిక ఆశా వర్కర్లు జయమ్మ పార్వతి విజయ లీల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరులో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న ఎంపీసీ బైపిసి సిఈసి ఇంగ్లీష్ మీడియం మరియు తెలుగు మీడియం విద్యార్థులకు బుధవారం రోజు ఉచిత పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి మరియు అధ్యాపకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ఇంటర్ రెండవ సంవత్సర విద్యార్థులకు మరియు మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమైనవి అని తెలుపుతూ, ప్రతి విద్యార్థి రెగ్యులర్గా కళాశాలకు రావాలని, అందరు కూడా ప్రార్థన సమయానికి కళాశాలలో ఉండాలని, ఎవరు కూడా గైరాజర్ కావద్దని, అన్ని సబ్జెక్టుల క్లాసులు నడుస్తున్నావని అందరు క్లాసులు శ్రద్ధగా విని, మీకు ఇచ్చిన హోమ్ వర్క్ ను ఏ రోజుకు ఆ రోజు పూర్తి పూర్తి చేసుకున్నచో ఎలాంటి ఒత్తిడి ఉండదని, సంతోషంగా చదువుకోవడానికి అవకాశం ఉంటుందని, క్రమశిక్షణగా విద్యను అభ్యసించాలని, మీకు ఇచ్చిన పాఠ్యపుస్తకాలను ఇంటి దగ్గర చక్కగా చదువుకోవాలని తెలుపుతూ, విద్యార్థులకు కళాశాలలో ఎలాంటి అసౌకర్యాలు లేవని, టాయిలెట్స్ , మంచినీటి వసతి, సైన్స్ విద్యార్థులకు మంచి ల్యాబ్ సౌకర్యాలు ఉన్నాయని, కళాశాలలో అందరూ మంచి అనుభవంతో ఉన్న లెక్చరర్స్ ఉన్నారని, ఎలాంటి సబ్జెక్టు డౌట్లు ఉన్న, ఆయా సబ్జెక్టు లెక్చరర్స్ ను అడగాలని



తెలియజేశారు, సీనియర్ లెక్చరర్స్ హనుమంత్ రెడ్డి, సి కృష్ణయ్య మాట్లాడుతూ, ఈ సంవత్సరం మీకు, సబ్జెక్ట్స్ తో పాటు, జనరల్ నాలెడ్జ్ సంబంధించిన నోట్స్, భవిష్యత్తులో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు ఉపయోగపడే విధంగా కూడా ఇవ్వడం జరుగుతుందని, అలాగే జేఈఈ మెయిన్స్ నీట్ ఎంసెట్ క్లాసులు కూడా మా అధ్యాపకులు సబ్జెక్ట్ వారిగా ప్రత్యేకమైన క్లాసులు తీసుకుంటూ మరియు నోట్స్ కూడా మీకు రాపిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ పుస్తకాలు తీసుకున్న విద్యార్థులు ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు హనుమంత్ రెడ్డి, సి కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్, రవీందర్, జాకీర్ హుస్సేన్, ఈశ్వర్ వెంకటలక్ష్మి, శిల్ప, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**కృష్ణ మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ఖోఖోదినోత్సవ సందర్భంగా సోమవారం మక్తల్ పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఓపెన్ టు ఆల్ ఖోఖో పోటీలలో మండలంలోని కున్సి పీఎం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో మినీ స్టేడియంలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో యు 10 వ విభాగంలో లాంగ్ జంప్, రన్నింగ్, స్టాండింగ్ జంప్ లలో 6వ తరగతి చదువుతున్న వై.మల్లికార్జున్ సత్తా చాటి ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని పేర్కొన్నారు. అంతకుముందు విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల



బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి సంతోషి, ఉపాధ్యాయ బృందం నరేందర్, ఖాసీం ఆలీ, సౌమ్య, నర్సింహులు, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత విద్యుత్ వైర్లను మార్చాలి

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో గత 40 ఏళ్ల కిందట వేసిన విద్యుత్ స్తంభాల పాత వైర్లను మార్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం అమరచింత మండలం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. అమరచింత పట్టణంలో విద్యుత్ స్తంభాలకు పాత కండక్టర్ వైర్ల ను మార్చకపోవడంతో పట్టణంలో విద్యుత్ సరఫరా అంతరాయం ఎక్కువగా ఉన్నదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్. గోపి ఆరోపించారు పట్టణంలో 2,3,6,7,10 వార్డులలో ఉన్న 11 కె.వి లైన్ ద్వారా కాలనీవాసులకు విద్యుత్ సరఫరా లో అనేక ఇబ్బందులు కలుగుతున్నామని ఆయన విచారం వ్యక్తం చేశారు. పట్టణంలోని 10 వార్డులలో విద్యుత్తు వైర్లు క్రిందికి వేలాడుతున్న సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు. విద్యుత్ స్తంభాలు రోడ్ల మధ్యన కొన్ని వార్డులలో ఉన్నావని



వాటిని తొలగించాలని అనేకసార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించిన లాభం లేకుండా పోయిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో ఆయా వార్డులలో కొత్తగా విద్యుత్తు స్తంభాల వైర్లను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి. వెంకటేష్, ఆర్ఎన్ రమేష్, ఎస్ అజయ్, బుచ్చన్న, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ : నాగురావు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందనీ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.బుధవారం రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఎమర్జెన్సీకి 50 ఏళ్ల సందర్భంగా హైద్రాబాద్‌లో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావుతో కలిసి నాగురావు నామాజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఎమర్జెన్సీ లో నాగురావు నామాజీ జైలుకు వెళ్లడం పట్ల ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు అధికార దాహంతో కోర్టు తీర్పును దిక్కరించి ఇందిరా గాంధీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్షాలను ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు.నాడు నానమ్మ రాజ్యాంగానికి తూట్లు పొడిచిందనీ అనేక సార్లు వారికి అనుగుణంగా రాజ్యాంగాన్ని మార్చారని అన్నారు.నేడు మనవడు రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగుతూ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని అనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.ఎమర్జెన్సీ చీకటి రోజులను కాంగ్రెస్ ఉన్నన్నాల్లు ప్రజలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ సురేష్





**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని నీలి పల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ప్రార్థన సమయానికి సందర్శించి ఉపాధ్యాయుల బోధనను, విద్యార్థుల అభ్యసనను వారి నోట్స్ లను మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం మండల విద్యాధికారి జి. సురేష్ ఆకస్మిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన రుచికరమైన భోజనం అందాలని ఎంఈఓ సురేష్ అన్నారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టిక ప్రకారం రోజువారి మెనూను సంబంధిత ఉపాధ్యాయులు తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు.

## ఉన్నత పాఠశాలకు పూల మొక్కల అందజేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** 2005-06 సంవత్సరపు విద్యార్థుల అధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 20 రకాల పూల మొక్కలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు బుధవారం వారు అందజేశారు. మానవాళి మనుగుడకు మొక్కలే జీవనాధారమని పూర్వ విద్యార్థులు అన్నారు. చదువుకున్న పాఠశాలకు పూల మొక్కల అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కిషోర్ కుమార్, ఉపాధ్యాయ బృందం నాగరాజు, గోపాల్, షాహిన్, రేణుక ,రంగారావు, లక్ష్మీదేవి రేణుక దేవి, అర్చన ,ఖాసీం ఆలీ,పూర్వ విద్యార్థులు మహేంద్ర ,మహేష్, శీతాల్, కిరణ్, మహేంద్ర కుమార్, నర్సింగ, సంతోష్, చంద్రకళ, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

**- మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం**

**- ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**



**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో గద్వాల మండల సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యేను నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చిన గద్వాల మండలం నాకు ఎప్పటికీ ప్రత్యేకము అదేవిధంగా ప్రతి ఎన్నికలలో నాకు గద్వాల మండలం ప్రజలు ఎల్లప్పుడూ అండగా నిలబడిన జరుగుతుందని, కాబట్టి నాకు రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే వారు కానీ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి మీ ప్రాంతంలోని ప్రజల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరిగిందని, ఏ ప్రభుత్వాలు వచ్చిన ప్రభుత్వంతో వప్పించి ప్రభుత్వం నుండి నిధులను తీసుకొచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కొరకు సాయి శక్తుల చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగిందని, మహిళలకు ఉచితంగా 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ,రైతుబంధు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, అందించడం జరుగుతుందని,ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు సొంత ఇంటి లేక కూలి గుడిసెలో నివసిస్తున్న వారికి ప్రభుత్వము దూర దృష్టితో ఆలోచించి ఐదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి 5లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లును కట్టించి ప్రతి ఒక్క పేద ప్రజల సొంతింటి కలను ఇందిరమ్మ ఇల్లుతోనే సాధ్యమవుతుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500 ఇండ్లు మంజూరు కావడం జరిగింది. ఇందులో గద్వాల మండలానికి 303 ఇండ్లను కేటాయించడంతో ఇల్లు లేని పేద ప్రజలకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఇంటి నిర్మాణంలో చేసుకోవాలని ఎవరికీ మధ్యవర్తి లేకుండా ప్రభుత్వము నుంచి వచ్చే డబ్బులను వారి ఖాతాలోని జమ కావడం జరుగుతుందని సొంతింటి కళ నెరవేర్చుకోడానికి ఇందిరమ్మ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వము కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సాయ శక్తుల కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో గుడిసెలు లేకుండా ఉండే విధంగా ప్రతి ఒక్కరు మంజూరైన వారు ఇంటి నిర్మాణాలు పనులను ప్రారంభించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేసి ప్రతి రంగంలో మహిళలకు అవకాశం కల్పించడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి ఒక్క వ్యాపార సంస్థలను కూడా మహిళలకు భాగస్వామ్యం చేస్తూ మహిళలు కూడా పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం మహిళా శక్తి వంటి ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసి ప్రభుత్వం అహర్నిశలు మహిళల అభ్యున్నత కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి , పటేల్ ప్రభాకర్ రెడ్డి రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి మాజీ జడ్పిటిసి రాజశేఖర్, సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, నాయకులు గోపిరెడ్డి , మహేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,చక్రధర్, మజీద్, అశోక్ రెడ్డి, సత్య రెడ్డి, రంగన్న, నీలేశ్వర్ రెడ్డి, వెంకట్ రాములు, లక్ష్మీకాంత్ రెడ్డి, నర్సింహులు, హనుమంత్ రెడ్డి, గోపాల్, సత్యనారాయణ, కృష్ణ, శ్రీనివాసులు ,పూడూరు శ్యామ్, కేశవ్ రెడ్డి నరేందర్ రెడ్డి, గుర్రం సూరి, మన్యం, జగన్మోహన్ రెడ్డి, కృష్ణరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, రామచంద్ర, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ,డిగ్రీ కళాశాలలు బంద్ విజయవంతం

**- పీ.డీ.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు హాలీం పాష**



**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** తెలంగాణరాష్ట్రంలోని గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్మేంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని పీ.డీ.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు హాలీం పాషా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పీజీ డిగ్రీ కళాశాలలో బంద్ విజయవంతం చేశారు. ఆయన మాట్లాడుతూ 7200 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు చదువులు చదవాలంటే కార్పొరేట్ కళాశాలలోని ఫీజులు కట్టాలని యాజమాన్యం ఒత్తిడి గురి చేయడం వల్ల విద్యార్థులు చదువులను మానేసే పరిస్థితి నెలకొంటుందన్నారు. విద్యార్థులకు రావలసిన బకాయిలు తక్షణమే విడుదల చేసి వారికి న్యాయం చేయాలని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తూ ఈరోజు నుండి మూడు రోజులపాటు డిగ్రీ పీజీఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కళాశాలల బంద్ పిలుపునివ్వడం జరిగింది ఈ బందులోని విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్ నిర్వహించి స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై స్పందించి తక్షణమే విద్యార్థులకు రావలసిన 7200 కోట్ల బకాయిలను విడుదల చేయాలని లేనియెడల సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. పెండింగ్ ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్మేంట్ వెంటనే విడుదల చేయాలని, డొనేషన్ల తీసుకుంటున్న కార్పొరేట్ ఇంజనీరింగ్ కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,ఫీజు రియంబర్మెంట్ పథకాన్ని ఎత్తివేసే ప్రభుత్వ కుట్రను వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి విద్యాసంస్థల బంద్ కు సంపూర్ణంగా మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో అనిల్, స్వామి, నర్సింహులు, విజయ్, నరేష్, చాంద్ బి, వెన్నెల ,శైలజ, స్వప్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లో గల క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కొరకు జూన్ 26న నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికలో మక్తల్ మండలం నుండి 7మంది బాలబాలికలు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, రాష్ట్రస్థాయి ఎంపికలలో పాల్గొనుటకు 7 మంది విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, కోచ్అమ్రేష్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాల కొరకు జరుగు ఎంపికలలో పాల్గొనుటకు ఎంపికైన7 మంది బాలబాలికలు ఈనెల 4,5 తేదీలలో హైదరాబాద్ హకీంపేట క్రీడా పాఠశాలలో జరుగు ఎంపికలలో పాల్గొంటారని వారు తెలిపారు. జిల్లా సైకిలింగ్ సంఘం ఆధ్వర్యంలో బాలబాలికలకు 9 క్రీడాంశాలలో 15 రోజులు మెరుగైన శిక్షణ ఇవ్వడం మూలంగా రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని ,వీరికి శిక్షణను ఇచ్చిన అమ్రేష్, రమేష్ లను బి.గోపాలం అభినందించారు. బి. గోపాలం మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీని తీసుకురావడం జరిగిందని, ఈ పాలసీ వలన గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి, జాతీయ అంతర్జాతీయ స్థాయికి పంపడానికి అవకాశం కలదని, మన రాష్ట్రంలో హకీంపేట ,కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో మాత్రమే మూడు క్రీడా పాఠశాలలు ఉన్నాయని , క్రీడా పాఠశాల లో ప్రవేశం కొరకు చాలామంది విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారని, మన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారు చొరవ చూపి మన నారాయణపేట జిల్లాలో క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని బి .గోపాలం కోరినారు. క్రీడా పాఠశాలలలో మెరుగైన విద్యతో పాటు, క్రీడలలో మెలకువలను నేర్పుతూ మెరుగైన తర్ఫీదు ఇస్తారని ,వారికి అవసరమైన పౌష్టికాహారము అందజేస్తారని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లా నుండి 20 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా అందులో 7 మంది విద్యార్థులు మక్తల్కు చెందిన వారిని బి. గోపాలం సంతోషాన్ని వ్యక్తపరిచారు.

సూర్య
www.suryaa.com



## వర్షంలో జర్నలిస్టుల దీక్షలు-సంతకాల సేకరణ

- 8వ రోజుకు చెరుకొన్న దీక్షలు
- పాలకులు పట్టించుకోకపోతే దీక్షల ఉధృతం
- టీడబ్లుజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** వర్షాన్ని కూడా లెక్కచేయకుండా జర్నలిస్టులు దీక్ష చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహినచ్చినట్లు టీడబ్లుజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులకు శాపంగా మారిందని బుధవారం 8వ రోజు దీక్షలను వర్షంలో చేస్తూ ప్రజలతో సంతకాల సేకరణ చేపట్టామని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకపోతే దీక్షలను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని గత 8 రోజులుగా కొల్లాపూర్ లోని జర్నలిస్టులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నాట్లు తెలిపారు ఈ రిలే నిరాహర దీక్షలు చేస్తున్న టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు యస్. రామచంద్రయ్య, తాలూకా కన్వీనర్ జలకం మద్దిలేటి, జిల్లా నాయకులు యస్.పి. మల్లికార్జున సాగర్, సీనియర్ జర్నలిస్టులు రామకృష్ణ,బి. కురుమయ్య, సిపి నాయుడు, కారంగి గోవిందు, రమణా జి రావు, పేరుమల్ల స్వామి, మల్లేష్, పరుశురాం, తరుణ్, జల్లాపూర్ సురేందర్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుని జన్మదిన వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య 61వ జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పేదలకు చీరలు పంపిణీ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమశేఖర్ గౌడ్, కల్లూరీ నాగప్ప, జయానంద రెడ్డి, ప్రతాప్ రెడ్డి, విద్యాసాగర్, లక్ష్మణ్, బిజెపి అర్బన్, రూరల్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాగనూరు మండల అధ్యక్షులు నల్లెనర్సప్ప, సుకన్య శేఖర్, మాజీ సర్పంచ్ జగన్నాథం, సూర్య ఆంజనేయులు, స్వాగత్ సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు నారాయణ,మాజీ కౌన్సిలర్ కొండయ్య,రేణుక నరసింహ, కురువ లింగం,అశోక్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు మహేష్ సాగర్, మంజునాథ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పికే నరసింహ, రాకేష్, బ్యాటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పీయూలో హార్ట్‌ఫుల్ నెస్ మెడిటేషన్ ప్రోగ్రాం - రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలోఎన్ఎస్ఎస్ సెల్ మరియు కన్హా శాంతి వనం సంస్థ సంయుక్త గా ఫార్మసీ కళాశాల ఆడిటోరియం లో మూడు రోజుల ఈరోజు 4 మరియు5 తేదీలలో హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ ప్రోగ్రాం మధ్యాహ్నం 3:00 గంటలనుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహిస్తామని బుధవారం పియు రిజిస్ట్రార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు బ్రోచర్ ను అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా చంద్రకిరణ్ ,వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య ,ప్రిన్సిపాల్స్ డా రవికాంత్ ,డా కరుణాకర్ రెడ్డిల తో కలిసి ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూముఖ్య అతిధిగా వీసీ ఆచార్య శ్రీనివాస్ ,రిసోర్స్ పర్సన్స్‌గా కృష్ణ రావు, రామి రెడ్డి, మాధవ మోహన్ లు హాజరు అవుతారని, ధ్యానం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, ఈ ప్రోగ్రాం స్టాఫ్ కు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారులు డా అర్జున్ కుమార్,డా రవికుమార్ లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను ప్రశంసించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ స్పందించే హృదయం అని అభినందించిన కమిషన్ సభ్యులు, చైర్ పర్సన్, బాలల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో కృషిచేయాలని పిల్లల భవిష్యత్తును తీర్చదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది, బాలల హక్కులపై ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం, బాలల హక్కులకు భంగం వాటిల్లకుండా అవసరమైన చర్యలు, బాలల హక్కుల ఉల్లంఘనలను నిరోధించాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, అన్నారు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, బాలల హక్కుల పరిరక్షణ అనేది పిల్లలందరికీ సమానమైన అవకాశాలు, విద్య, వైద్య సదుపాయాలు, భద్రత కల్పించడంతో పాటు పిల్లల అభివృద్ధికి, శ్రేయస్సుకి విద్యా, వైద్యం, పోలీస్, స్త్రీ శిశు సంక్షేమ, కార్మిక శాఖల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి, తాడూరు మండలాల్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, అంగన్వాడి కేంద్రం, అనాధ బాలికల విద్యాలయాన్ని ఆమె,సందర్శించి, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, అందుతున్న భోజనం విద్యా తదితర అంశాలపై అమీ క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకున్నారు. అనంతరం మిషన్ వాత్సల్య జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల హక్కుల పరిరక్షణ, వారి కోసం ఉద్దేశించిన చట్టాల అమలు తీరుపై కమిషన్ సభ్యులు కంచర్ల వందన గౌడ్, అపర్ణ, మర్రిపల్లి చందన, గోగుల సరిత, ప్రేమలతా అగర్వాల్, బి. వచన్‌కుమార్, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లతో కలిసి చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలనతో సమీక్షా సమావేశాన్ని ప్రారంభించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో బాల, బాలికల కోసం అంగన్వాడి, పాఠశాలలు, వసతి గృహాలు రెసిడెన్షియల్ స్కూల్స్ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కల్పించిన వసతుల ఏర్పాటు తదితర అంశాలను విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ, పోలీసు, కార్మిక, సంక్షేమ శాఖ అధికారులు శాఖల జిల్లా అధికారులు కమిషన్ చైర్ పర్సన్, సభ్యులకు తెలియపరిచారు. జిల్లాలో తాడూరు కేజీబీవీ, బిజినపల్లి బాలికల ఉన్నత పాఠశాల, తాడూరు అంగన్వాడి ల సందర్శన సందర్భంగా గుర్తించిన సమస్యలను కమిషన్ చైర్ పర్సన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పర్యవేక్షించాలని, ఒకే పర్మిషన్తో ఇతర పాఠశాలలు ఏమైనా కొనసాగిస్తున్నారా అనే అంశాలను విద్యాశాఖ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కమిషన్ సూచించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు తమకు ఎదురయ్యే ఇబ్బందులు, బాధల గురించి ఎవరికి చెప్పుకోలేని పరిస్థితిలో ఉంటారని తెలిపారు, అందువల్లే రాజ్యాంగం ద్వారా బాలలకు ప్రత్యేకంగా హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు. సమాజ మార్పులకు అనుగుణంగా ప్రభుత్వాలు సైతం ఎప్పటికప్పుడు కొత్తగా బాలల కోసం చట్టాలను రూపొందిస్తూ అమలు చేస్తున్నాయని ఆమె అన్నారు. బాలల హక్కులు, చట్టాల అమలు తీరును పర్యవేక్షించేందుకు వీలుగా రాష్ట్రస్థాయిల లో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పని చేస్తున్నాయని తెలిపారు. బాలల సంరక్షణ కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని చైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి సూచించారు. నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమస్యలపై వెంటనే స్పందించి, హృదయంతో పనిచేసే వ్యక్తి అని జిల్లా కలెక్టర్ స్పందన పై రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను అభినందించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సభ్యుల సూచనలకు అనుగుణంగా కేజీబీవీ పాఠశాలలో షెడ్డు నిర్మాణానికి మంజూరు చేపట్టనున్న ట్లు కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంతో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 0 నుండి 18 ఏళ్ల బాలబాలికల ప్రత్యేకంగా విద్యను అందించడం అందుకు కావలసిన అవసరాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన వసతులను బాల బాలికలకు అందేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. బిజినపల్లి, బాలికల ఉన్నత పాఠశాలలో కిచెన్‌షెడ్డు నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తామని, అంగన్వాడి భవనాన్ని వేగవంతంగా నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉండే అనాధ బాలబా లికలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్ ,జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జిల్లా బాలల సంరక్షణ చైర్మన్ లక్ష్మణరావు, డీఈఓ రమేష్ కుమార్, జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీశైలంగౌడ్, సీడీపీవోలు,సూపర్వైజర్లుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## జంగిరెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాల పంపిణీ

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దేశిఇటిక్యాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం పాఠశాల హెచ్ఎం మంజుల ఆధ్వర్యంలో పాఠశాల పూర్వ విద్యార్థి, దూరెడ్డి లక్ష్మారెడ్డి తన తండ్రి కీ.శే. జంగిరెడ్డిగారి జ్ఞాపకార్థం 40 వేలకు పైగా నిధులు వెచ్చించి విద్యార్థులకు బ్యాగులను, నోట్ పుస్తకాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారి కోట్ల భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ దూరెడ్డి అచ్యుతారెడ్డి , కాంప్లెక్ హెచ్.ఎం.మంజుల, ఎస్. తిరుపతి రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ గతంలో కూడా వీరు డ్యూయల్ డెస్క్ బెంచీలు లను అందజేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోరారు. అలాగే నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. పాఠశాలకు అన్ని రకాలుగా సహకరిస్తున్నందుకు ఈ సందర్భంగా దాతను అభినందించారు.



కౌన్సిలర్ అచ్యుతా రెడ్డి మాట్లాడుతూ శిథిలావస్థ లో ఉన్న తరగతి గదుల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి సహకారంతో కోటి రూపాయలు నిధులు వెచ్చించి శంకుస్థాపన చేయించామన్నారు. వీటి నిర్మాణాలు త్వరలో చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోయూ మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**అమరచింత, మేజర్‌న్యూస్:** అమరచింత మునిసిపాలిటీలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలతో సమావేశమై ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో అధికారులు 100 ఇండ్లకు ప్రతిపాదనలు పంపితే కేవలం 54 మంజులబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ ధ్రువీకరణ పత్రాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని 10 వార్డులలో ఇల్లు లేని నిరుపేదలు అనేక ఏండ్లుగా పూరి గుడిసెలలో, అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారని ఆయన తెలిపారు. 2008లో ఇందిరమ్మ ఆదర్శ గ్రామంలో అప్పట్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని నెపంతో నేడు నిరుపేదలకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఆందోళన చెందారు. గత పదేండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూములు వస్తావని అప్పటి ప్రభుత్వం ఆశలు చూపి చేతులెత్తేసిందని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తావని కోటి ఆశలతో నిరుపేదలు ఉన్నారని ఆయన అన్నారు. మక్తల్ శాసనసభ్యులు, మంత్రి డాక్టర్ వాకిటి



శ్రీహరి అమరచింత పట్టణానికి 500 ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ వాగ్దానం నెరవేర్చి ఇండ్లు లేని నిరుపేదలకు న్యాయం చేస్తారని అజయ్ కోరారు. ప్రస్తుతం పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు నిబంధనలు పెట్టి కేవలం 45 రోజుల్లో బేస్మెంట్ వేయకుంటే ఇండ్లను రద్దు చేస్తామని నిబంధనలు ఉన్నావని తెలిపారు. ఆ నిబంధనల ద్వారా లబ్ధిదారులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నామని ఆయన ఆందోళన చెందారు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సరికాదని ఆయన ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఆరు నెలలు గడువు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాసన్న, రమేష్, సంజీవ్, రాజేష్, రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

# అంచెలంచెలుగా ఎదిగిన కరిమేని తిమ్మప్ప




**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కరుడుగట్టిన కాషాయవాది కరిమెని తిమ్మప్ప పార్టీలో అంచెలంచెలుగా ఎదిగాడు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి సాధారణ జీవితం గడుపుతు ఇప్పటివరకు మోటర్ సైకిల్ లేకపోవడం గమనార్హం. తిమ్మప్ప ప్రస్తుతం మాగనూర్ ఉమ్మడి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బాల్యం నుంచి ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా చేరి ప్రథమ శిక్ష వర్గ,ప్రథమ వర్ష మాగనూర్ మండల కార్యవా హగా పనిచేసి సంఘం బలో పేతం కోసం కృషి చేశారు. వృత్తిరీత్యా టైలర్ గా పని చేశారు. విద్యా వాలంటీర్ గా ఏడు సంవత్సరాలు సేవలం దిస్తూ ఆర్ఎస్ఎస్ సంఘం లో పాల్గొనేవారు. అనంతరం బిజెపిలో చేరి పార్టీ నిర్మాణం కొరకు కృషి చేస్తున్నాడు. 2013.లో పార్టీ తరఫున ఎంపిటిసిగా పోటీచేసి స్వల్ప తేడాతో ఓటమి చెందాడు. ఓటమితో నిరాశ చెందకుండా మళ్లీ 2018లో పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. భార్య సురేఖ వార్డ్ మెంబర్గా గెలిచారు భర్త గ్రామ సర్పంచ్ గా భార్య వార్డ్ మెంబర్గా ఐదు సంవత్సరా లు సుపరిపాలన అందించి ప్రజల మననలు పొందారు. సర్పంచ్ గా సేవలందిస్తూనే పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. ఆర్ఎస్ఎస్ అనుబం ధ సంస్థలైన ఏబీవీపీ బీకేఎస్ విహెచ్పి సంస్థలకు సహాయ సహకారాలు అందించారు. మాగనూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్ఎస్ ఎస్ శాఖ లు నడుస్తున్నాయి. ఎక్కడ ఆర్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహించిన కొత్తపల్లి గ్రామం నుండి పదుల సంఖ్య లో శిక్షణకు పంపిస్తుంటారు. శాసనసభ ఎన్నికల సమయం లో ఒక సంవత్సరం పాటు మాగనూరు మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. గత నెల 20వ తేదీ కృష్ణ మండల కేంద్రంలో స్వామి వివేకానంద భవనంలో ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి మండల బిజెపి కార్యవర్గ సమావేశం లో ఉమ్మడి మండలం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావే శంలో బిజెపి జిల్లా ఉపాధ్య క్షులు సోమశేఖర్ గౌడ్ తిమ్మ ప్పను శాలువాతో సన్మానించారు.

# ఆర్థిక సహాయం అందజేత

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన తాజ్ అకస్మాత్తుగా మృతిచెందారు. బుధవారం ఉప్పల వెంకటేష్ మిత్ర మండలి అధ్యక్షుడు టిప్పు



సుల్తాన్ ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఐదువేల రూపాయల నగదును తన అనుచరుల ద్వారా అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు ధారమోని గణేష్, ఉప్పల వెంకటేష్ మిత్రమండలి అధ్యక్షుడు టిప్పు సుల్తాన్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, మైనార్టీ నాయకులు మక్బూల్, శేఖర్, గోరే ,అమీర్, షబ్బీర్, ఆమెర్ తదితరులు ఉన్నారు.

# మహిళల భద్రతకు భరోసాగా షీ టీం
## జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** మహిళలు, బాలికల భద్రతకు నాగర్ కర్నూల్ జిల్లాలోని షీ టీం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా అడిషనల్ ఎస్పీ %జఎ% రామేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా సంస్థలు, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో షి టీమ్ విస్తృతంగా అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నదని తెలిపారు. గడిచిన జూన్ నెలలో మహిళలను



వేధిస్తున్న వారిపై 10 పిర్యాదులు వచ్చినవి. అందులో 02 క్రిమినల్ కేసు నమోదు అయినవి, 04 పెట్టి కేసులు, 04 మంది పోకిరీలకు కుటుంబ సభ్యుల ముందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది, మరియు ఒక అమ్మాయిని వేదిస్తున్న వ్యక్తి ని పట్టుకుని కేసు నమోదు చేయడజరిగింది, 13 అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది. మహిళలు , విద్యార్థినీలు ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో వారు టి. సేఫ్ అప్ వినయోగించుకోవాలని, మీ ప్రయాణంలో భరోసా ఇస్తుంది అని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీం 8712657676 నెంబర్ కు లేదా డయల్ 100కు లేదా పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ %జఎ% రామేశ్వర్ తెలిపారు. ప్రధానంగా మహిళలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని సూచించారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఏ. వెంకటస్వామి వివి నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయం, సంగాల,మర్లపల్లి గ్రామాలలో సార్వత్రిక సమ్మె బుక్ లెట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అఖిల భారత కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఈ నెల 9న, కేంద్రం తెచ్చిన కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా జరిపే ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక వర్గ హక్కులను రద్దు చేస్తామంటే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని, కార్మికవర్గ పోరాటాల ద్వారా బుద్ధి చెబుతామని అన్నారు. కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు లేకుండా, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠినతరం చేసి, కార్మికులను సంఘాల నుండి దూరం చేసేందుకు దీని ద్వారా పెట్టుబడిదారుల దోపిడీని విస్తృత పరిచేందుకు కేంద్రం తీసుకొచ్చిన కార్మిక చట్టాలను కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని కోరారు. కార్మికవర్గాన్ని ఐక్యం కానీయకుండా విభజన రాజకీయాలను పెంచేందుకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పగించేందుకు, కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు కేంద్రం కార్మిక చట్టాలను సవరించిందని విమర్శించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయడం కార్మిక చట్టాలకు సవరణ చేసి,కార్మిక సంఘాల నిర్వీర్యం చేసి కార్పోరేట్ శక్తులను దేశాన్ని అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగానే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ వివోఎల సంఘం గద్వాల మండల అధ్యక్షుడు తిమ్మప్ప వసతి గృహ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందరాజు, ప్రభుత్వ పాఠశాలల పారిశుధ్య కార్మికులు రాజు పద్మ గ్రామపంచాయతీ కార్మికులు రవి శరబన్న దేవన్న భవన నిర్మాణ కార్మికులు శివ హరికృష్ణ మధ్యాహ్నం భోజనం కార్మికులు సునీత గోవిందమ్మ ఆశా వర్కర్లు శివమ్మ సుశీల వసతి గృహ కార్మికులు రామేశ్వరమ్మ సరస్వతి రైతులు రామకృష్ణ బీసన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- **గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**
- **సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్**



**లింగాల, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లిస్తూ వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఈనెల 9 దేశవ్యాప్త జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును సిఐటియు కార్మిక సంఘం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో లింగాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలలో నెలల తరబడి పనిచేస్తున్న జీతాలు రాకపోతే వాళ్ళ కుటుంబం ఎట్లా గడుపుతుందని అధికారులను ప్రశ్నించారు. పాలకులు మారుతున్న గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు మారటం లేదని వాపోయారు. పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు పాలకులు లక్షల కోట్ల రూపాయలు రాయతీ ప్రకటిస్తారని, గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రం జీతభత్యాలు పెంచే విషయంలో బాధ్యతరహితంగా ఉంటున్నారని, కార్మికులు పక్షాన పాలకులు ఆలోచన చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నిరంజన్, మండల నాయకులు కృష్ణయ్య, బాలరాజు ,శ్రీశైలం ,శివలీల, వెంకటమ్మ ,పద్మ ,కురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- **సివిల్ సప్లై గోదాం మోతిలాల్ డి.టికు సమ్మె నోటీసు**
- **హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**
- **సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శంకర్ నాయక్**



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** జులై 9 జరిగే సార్వత్రిక చేయాలని సిఐటియు జిల్లా సహా కార్యదర్శి ఎం శంకర్ నాయక్ కార్మికులకు పిలువు నేచర్ ఈ సందర్భంగా బుధవారం అచ్చంపేట పట్టణంలోని సివిల్ సప్లై పోదాం అధికారి డిటి మోతిలాల్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు దశాబ్ద కాలం పాటు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాయడం దుర్మార్గమని వాటికి వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9న కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట సివిల్ సప్లై గోదాం డిటి మోతిలాల్ కి సమ్మె నోటీసులు అందజేశారు. మరియు గింజల కొనుగోలు చేసే మార్కెట్ సెక్రెటరీ నరసింహ కి సమ్మె నోటీసులు హమాలీల ఆధ్వర్యంలో కార్మిక సంఘం నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు వారి అభివృద్ధికి తోడ్పాటు అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బి రాములు, నాయకులు శివకుమార్, సైదులు,చంద్రయ్య,రేనయ్య, లక్ష్మయ్య, జంగయ్య, దాసియ, వేనయ్య, కార్మికులు తదితరులు ఉన్నారు.

# వనపర్తిలోసీసీ రోడ్ల నాణ్యత లోపంపై రోడ్డుపై బైఠాయించి సిపిఐ నిరసన
## నాణ్యమంతంగా నిర్మించాలని డిమాండ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ. 55 కోట్ల తో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు కొన్ని వార్డుల్లో నాసిరకంగా ఉన్నాయని సిపిఐ ఆధ్వర్యంలో 20వ వార్డులో కంకర రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పట్టణంలో 19 ,20 వార్డుల్లో నిర్మిస్తున్న రోడ్లను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకొని అసంతృప్తి వ్యక్తం చేశారు. నాసిరకం రోడ్లకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని, రోడ్డు నాణ్యవంతంగా నిర్మించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్,మాట్లాడారు. పలు వార్డుల్లో రోడ్లను నిర్మించడం సంతోషమే అయినా కాంట్రాక్టర్లు పనులు నాసిరకంగా రోడ్డును నిర్మించటం దారుణం అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజలు సైతం రోడ్ల నిర్మాణంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. 19, 20 వార్డుల్లో రోడ్ల నిర్మాణానికి రెడీమిక్స్ సరిగా వేయకుండా మురుగునీరు పారిన నాసిరకం మట్టిని ఉపయోగిస్తున్నారు అన్నారు. 40%ఎఎ,30ఎఎ%, కంకర మందం నిబంధనలకు అనుగుణంగా లేదన్నారు. పోసిన లూజ్ మట్టి పైన రోలర్ తిప్పటం లేదన్నారు. ప్రజల ప్రయోజనం కోసం కాకుండా కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చేందుకు పనులు చేసినట్లు ఉందన్నారు. ఫోన్లో పర్యవేక్షణ అధికారులను నాణ్యత లోపంపై ప్రశ్నిస్తే అన్ని సవ్యంగజరుగుతున్నాయనిని సమాధానం చెప్పుతున్నారన్నారు. కాంట్రాక్టర్లకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. నాసిరకంగా జరిగిన పనులకు బిల్లులుఇవ్వద్దన్నారు. వేసిన నాసిరకం రోడ్లను తొలగించి, వేరే కాంట్రాక్టర్‌తో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రోడ్లు వేయించాలన్నారు. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి రోడ్ల నాణ్యత పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ జరుగుతున్న పనులను పరిశీలించాలని కోరారు. పనులు జరుగుతున్న తీరుపై కాంట్రాక్టర్లు అధికారులతో సమీక్ష నిర్వహించాలన్నారు. ఇదే పద్ధతిన నాసిరకంగా సాగితే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, సిపిఐ పట్టణ మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమన్న, అరవిందు, భాను ప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, స్వామి, వెంకటయ్య, అలివేల పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### సైబర్ క్రైమ్ బ్రాంచ్ డి.ఎ.స్పి. గిరి కుమార్



**వెల్దండ మేజర్‌న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని. నాగర్‌కర్నూల్ సైబర్ క్రైమ్ బ్రాంచ్ డిఎస్పి గిరి కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏకలవ్య పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. వ్యక్తిగత వివరాలు. బ్యాంకింగ్ వివరాలు. ఇతరులతో పంచుకోరాదని. సోషల్ మీడియాలో. అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయవద్దని. చక్కగా చదువుకొని. సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్. భాస్కర్. ఏ. ఎస్.ఐ. జాకిల్లా. పోలీస్ సిబ్బంది. శ్రీను. కృష్ణ. మహేష్. పాఠశాల ఉపాధ్యాయులు .విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మురళి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మున్సిపల్ కమిషనర్‌గా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు పట్టణానికి నూతన కమిషనర్‌గా విచ్చేసిన మురళిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్ల మహేష్ యాదవ్, బిజె హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు మోతీ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్, అమీర్,మోతే, శ్రీశైలం, పరమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## అంబటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా నిరంజన్



**లింగాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అంబటిపల్లి ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నిరంజన్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవలనే జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి పదవి విరమణ చేయడంతో పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు నిరంజన్ ను హెచ్ఎం గా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన హెచ్ఎం నిరంజన్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు పాటుపడాలన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగపరు చుకుంటూ తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పిల్లల ఉన్నతికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల కృషి అవసరమని అన్నారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడంతోపాటు పిల్లలను సక్రమంగా పాఠశాలలకు పంపుతూ హాజరు శాతం పెంచే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఇంటి పరిసరాలను చదువుకునేందుకు వీలుగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్య యొక్క ఆవశ్యకత వివరిస్తూ బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు బూత్ లెవెల్ ఆఫీసర్స్ శిక్షణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నేడు(బుధవారం)బూత్ లెవెల్ సూపర్ వైజర్లులకు,బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఉదయం 09.00గంటల నుండి సాయంత్రం 6.00వరకు మండల పరిషత్ కార్యాలయం(ఎంపీడీవో)లో ట్రేనింగ్ ప్రోగ్రాం ఉంటుందని,అందరూ సకాలంలో హాజరుకావాలని,లేని యెడల క్రమశిక్షణ చర్యలు గైకొనబడునని మండల తహసిల్దార్ శ్రీనివాస్ ఒక ప్రకటనలు తెలిపారు.

## రోడ్లు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ కు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వినతి




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట పట్టణంలోని 17,22 వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ,అంతర్గత రోడ్లు స్పీడ్ బ్రేకర్ ల సమస్యలపై బుధవారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నందు నామాజీ మాట్లాడుతు రెండు వార్డుల్లో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందని చిన్న పాటి వర్షానికే మురుగు నీటి రోడ్లపై పారుతుందని వివరించారు.అలాగే రోడ్లు గుంతల మయం అయ్యాయని దాంతో ప్రజలు నడవడానికి నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు.స్పీడ్ బ్రేకర్ లు లేక వాహనాలు వేగంగా వెళుతున్నాయి ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విన్నవించారు.సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అర్జున్ మిస్కిన్,చేతన్,నరేష్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం.

**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పోతే పల్లి గ్రామానికి చెందిన సత్యమ్మ. బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న. బి. ఆర్.ఎస్. యువ నాయకులు తగుళ్ల కొండల్ యాదవ్. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి. 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట. అంజి యాదవ్. మహేష్ యాదవ్. అర్జున్. శివ. తదితరులు పాల్గొన్నారు.

## చల్మారెడ్డి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన డిఆర్డిఓ ఉమాదేవి, ఎంపీడీవో రాఘవ



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం చందాపురం గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నటువంటి చల్మా రెడ్డి ఆకస్మికంగా మృతి చెందడంతో జిల్లా డిఆర్డిఓ ఉమా దేవి మరియు ఎంపీడీవో రాఘవ చల్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి 20,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుకన్య మండల ఫీల్డ్ అసిస్టెంట్లు నిరంజన్ గౌడ్ నయూమ్ పాషా, మాధవి, బాలయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రామకృష్ణ,టెక్నికల్ అసిస్టెంట్ సుజాత, గోవింద్, ముఖిదు, పార్వతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలోపోలీస్ డ్యూటీ మీట్ 2025

### జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ని ఎస్పీ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు పోలీస్ డ్యూటీ మీట్ 2025 ప్రారంభం అవుతుందని , నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ డ్యూటీ మీట్ రెండు రోజులపాటు ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ నందు మరియు న్యూ పోలీస్ హెడ్ క్వార్టర్ నందు రెండు చోట్ల నిర్వహిస్తున్నట్లు , తెలిపారు ఈ పోలీస్ డ్యూటీ లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన పోలీస్ ఆఫీసర్స్ అందరూ పాల్గొంటారని అని జిల్లా ఎస్పీ తెలిపారు , కావున జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని , ఈ పోలీస్ డ్యూటీలో ఈ క్రింది విభాగాలలో మేము డ్యూటీ మీట్ ను కండక్ట్ చేస్తున్నామని తెలిపారు. 1. ఫోరెన్సిక్ సైన్స్ రిటన్ టెస్ట్ 2. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ 3. మెడికో లీగల్ టెస్ట్ 4. లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ %వఞప్రబఎతం %5. ఫింగర్ ప్రింట్స్ 6. క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ 7. అబ్జర్వేషన్ టెస్ట్ ఈ పైన తెలుపబడిన ఏడు విభాగాలలో ఉమ్మడి మహబూబ్నగర్ కి చెందిన ఐదు జిల్లాల పోలీస్ ఆఫీసర్స్ అందరూ పాల్గొంటారని జిల్లా ఎస్పీ తెలిపారు ఈ యొక్క కార్యక్రమం ముగింపును 04.07.2025 నాడు కండక్ట్ చేస్తామని తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర దేవాలయం నిర్మాణం కొరకు విరాళాలు అందజేత

### విరాళాలు అందజేసిన నాయకులను సన్మానించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు



**కొత్తకోట రూరల్ మెజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 11వ వార్డులో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయం నిర్మాణం కొరకు దాతలను నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు కోరడంతో దాతలు ముందుకు వచ్చారు. వారిలో సత్యనారాయణ బలరాం రిటైర్డ్ ఆర్టిసి ఎంప్లాయ్ 1,01,016 కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపయ్య గారి కృష్ణారెడ్డి 25.000రూపాయలు, కృష్ణయ్య.5 000, రామచంద్రయ్య 5.000 కిషోర్ 5.000 ,నరేందర్5,116 ముందరింటి రాజు 20.000 ఇవ్వడం జరిగింది.వీరికి శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మూలమలుపు రోడ్డు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంను దాయపంతులపల్లి గ్రామాన్ని కలిపే రోడ్డు తాళ్లవాగు సమీపంలోని మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా చెట్లు భారీగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం,రోడ్డుపైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఉర్దు మీడియం పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



**కోస్గి మేజర్ న్యూస్:** కొడంగల్ నియోజికవర్గ అభివృద్ధి అథారిటీ ద్వారా కోస్గి మునిసిపాలిటీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను జిల్లా విద్యాశాఖ సీఎం ఓ రాజేందర్ ప్రారంభించారు. బుధవారం పట్టణంలోని ఉర్దు మీడియం పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో కంప్యూటర్ విద్యాను అందించాలనే లక్ష్యంతో పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధ సహకారంతో విద్యార్థుల్లో ప్రతిభ మేల్కొలపడానికి భవిష్యత్తులో కంప్యూటర్ టెక్నాలజీ తోడ్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉర్దు మీడియం ప్రధానోపాధ్యాయురాలు అఖిలా ఖానం, మండల విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్, ఖాజా కుత్బుద్దీన్, రామకృష్ణ, సి హెచ్ ఎం పాఠశాల చైర్మన్ నజియా బేగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాకల రాజేష్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ః

## పోలమ్మ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడ్డెందొడ్డి గ్రామంలో పోలమ్మ ఉర్సు ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,కార్యదర్శి లవన్న, నాయకులు బలరాం నాయుడు,వెంకట్రాములు,మునెప్ప, రామాంజనేయులు, మద్దకల్, చిన్న రాముడు, వీరేష్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
3 జులై 2025

## 44'వ సారి రక్తదానం చేసిన సహాయఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.టంకరి శివప్రసాద్ యాదవ్.




**మహబూబ్నగర్, మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడు పొలం పనులు చేస్తుండగా పాము కాటు వేసింది అతను వెంటనే వారి కుటుంబ సభ్యులకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు అతనికి రక్త పరీక్షలు నిర్వహించిన వైద్యులు అతనికి ఓంపాజిటివ్ రక్తం అవసరము అని రక్తముచాలా తక్కువగా ఉంది వెంటనే రక్తం ఎక్కించాలనీ తెలిపారు ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులు రామచంద్రపూర్ గ్రామానికి చెందిన సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.టంకరి శివప్రసాద్ యాదవ్కి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి ముందుకు వచ్చి "ఓంపాజిటివ్" రక్తదానం చేయడం జరిగింది. రక్తదాత అయినా శివప్రసాద్ యాదవ్ నవీన్ ప్రాణాలు కాపాడినందుకు వారి కుటుంబ ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ దీంతో కలిపి ఇప్పటివరకు "44'సార్లు రక్తదానం చేశానని అదేవిధంగా భవిష్యత్తులో మరెన్నో నా వల్ల సమాజానికి ఉపయోగపడే సేవ కార్యక్రమాలు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని తెలియజేశారు.

## మొహారంవేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి




**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో మొహర్రం వేడుకలను ప్రజలందరూ ఐక్యంగా ఉండి శాంతియుతంగా జరుపుకోవాలని తాహశీల్దార్ రాజగణేష్, ఎస్సై తిరుపాజి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో మొహర్రంవేడుకల గురించి శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భీ భీ ఫాతిమాను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటి సమస్యకు విద్యుత్ లైట్లు ఎలాంటి అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కా ఇప్ప ,మండల అధ్యక్షులు రవి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు విక్రమ్ తేజ్ గౌడ్, జగన్ గౌడ్ రామస్వామి ,నాగరాజు, నిర్వాహకులు జాఫర్, ఫజల్, షఫీ, సోయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే సమ్మేళన సభను విజయవంతం చేయండ




**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈనెల 4న కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ సమ్మేళన సభను విజయవంతం చేయాలని మహబూబ్నగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ పృథ్వి చౌదరి,నారాయణపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు.ఈనెల 4న కాంగ్రెస్ సమ్మేళనానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాద్ కు రానున్నందుతో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గం పార్టీ నేతలతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ పృథ్వీ చౌదరి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా ఈనెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేసి వారి సందేశాన్ని ప్రజలకు చేరవేయాలి అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్, యన్ యస్ యు ఐ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

**- సైబర్ సెక్యూరిటీ బ్యూరో సీఐ రాజు**




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** సాంకేతిక పరిజ్ఞానం తో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని, ఆశ, అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని జోగులాంబ గద్వాల్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సీఐ రాజు అన్నారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా గద్వాల్ పట్టణం లో కొట్టం కాలేజ్ విద్యార్థుల కు, సైబర్ అవేర్నెస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బులు పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్న విధానాన్ని సీఐ కళాశాల యువతకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ ఏపీకే ఫైల్స్ వాట్సాప్ లో ఫార్వర్డ్ చేస్తున్నారు,ఈ ఏపీకే ఫైల్ ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు సీఐ అవగాహన కల్పించారు.మన ఆశ, అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని, డబ్బులు ఎవ్వరు ఊరికే ఇవ్వరు అనే విషయాన్నీ ప్రజలు గ్రహించాలని అన్నారు. అలాగే బ్యాంక్ అధికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు అని అలాంటి వారు ఓటీపి అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి ఎన్ సి ఆర్ పి పోర్టల్ (%.ఎ.ఎవతీ.అఎవ.ఎగీజ.అఅ%లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమ%శీ% లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో కానిస్టేబుల్ రమేష్ ఆచారి గద్వాల్ టౌన్ సైబర్ వారియర్ బి రాజు, కళశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టీయు జిల్లా 4వ మహాసభ విజయవంతం




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గద్వాల పాత ఎంపీడీవో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా వాల్మీకి భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం వాల్మీకి భవన్లో ఐఎఫ్టి యు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత 29 చట్టాలను సవరించి నాలుగు కోట్లుగా మార్చి పెట్టుబడిదారులకు ధనవంతులకు అనుకూలంగా చట్టాన్ని రూపొందించారు, 8 గంటల పని దినంలో మరల పద్దెనిమిది గంటల పని దినాన్ని తీసుకోరావడానికి కుట్రలు చేస్తున్నారు దీనితో కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ చిన్న ఉద్యోగాలు ఉన్న హక్కులు చట్టాల రద్దుతో శ్రమజీవులుగా బానిసలుగా మార్చబోతుంది కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలు దేశవ్యాప్తంగా కార్మిక వివిధ సమ్మెల్లో పోరాటాల్లో కోట్లదిమంది పాల్గొని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైన ఉద్యమించాలని తెలియజేశారు. ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలను ప్రజలందరూ సంఘటితంగా పోరాల్సిన అవశ్యకత నేడే మరింత పెరిగిందని గ్రహించి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులను సంఘటితం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తుంది అన్నారు. న్యాయవాది మధుసూదన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ చట్టాలను ఉల్లంఘిస్తూ కనీస వేతనాలు కార్మిక వర్గాన్ని అమలు చేయట్లేదు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ టైం స్కేల్ డైలీ వేతనాల పేరుతో పెట్టుబడిదారీ విధానాన్ని ప్రభుత్వ రంగంలో ప్రవేశపెట్టడం అందమైన పేర్లతో కార్మికులను నిలువు దోపిడీ పాల్పడుతూ గద్వాల్ జిల్లా గ్రామపంచాయతీ రైస్ మిల్ భవన నిర్మాణం మిషన్ హమాలీతో పాటు వివిధ రంగాల పంచాయతీ కార్మికుల వర్గాన్ని సంఘటన చేసి జిల్లాలో కార్మికుల ఉద్యోగుల ఉపాధి అవకాశాలు మెరుగు కోసం వేతనాల పెంపు కోసం కూలీల పెంపు కార్మికుల హక్కు కోసం చట్టాల అమలు కోసం ఎన్నో పోరాటాలు చేయాలని వారు అన్నారు. ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమిచేడు కార్తీక్, కోళ్ల అంజి, దానయ్య, హలీం పాషా, హరీష్ కుమార్

## ఆయిల్పామ్ సాగులో జిల్లా ఆదర్శంగా నిలవాలి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**ఊర్కొండ, మేజర్ న్యూస్:** ఆయిల్ పామ్ సాగుపై రైతుల దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగులో నాగర్ కర్నూల్ జిల్లా ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం మాదారం గ్రామంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు శ్రీకాంత్ కు చెందిన 10 ఎకరాల పొలంలో 500 ల మొక్కల ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరై అయ్యారు. మాదారం గ్రామం నుండి శ్రీకాంత్ పొలానికి ట్రాక్టర్ లో ప్రయాణించి రైతు పొలానికి చేరుకున్నారు. తన 10 ఎకరాల పొలంలో 500 మొక్కలతో ఆయిల్ ఫామ్ వ్యవసాయ సాగుకు శ్రీకారం చుట్టిన సందర్భంగా రైతు ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రత్యేకంగా అభినందించారు. మాదారం గ్రామంలో మరో రైతు కృష్ణారెడ్డి ఆయిల్ ఫామ్ మొదటి క్రాప్ కట్టింగ్, అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి రైతు పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్కర్నూల్ జిల్లా ఆయిల్ పామ్ తోటల సాగుకు అనుకూలంగా ఉన్నట్లు ఆయిల్ పామ్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా దిగుబడి బాగుంటుందని, గతంలోనే జిల్లాను సందర్శించి ధ్రువీకరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ, ఆయిల్ పామ్ పంటను పెంచే దిశగా రైతులకు అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రైతు పొలంలో నాటిన ఆయిల్ పామ్ గెలలు, రానున్న నాల్గవ సంవత్సరం నుంచి 30 సంవత్సరాలవరకు దిగుబడి వస్తుందన్నారు. ప్రస్తుతం ఇతర దేశాలనుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటుందన్నారు. ఆయిల్ పామ్ తోటలు అధికంగా వేయడంవలన ఆయిల్ మనమే ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. దీని వల్ల రైతులకు దీర్ఘకాలికంగా స్థిర ఆదాయం లభించే అవకాశం ఉంది. రైతులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించి, జిల్లాలో మరింత దిగుబడిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటికే 7 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగిందని, ఆయిల్ పామ్ తోటలను విస్తృతంగా పెంచడం ద్వారా మనమే అవసరమైన ఆయిల్ను ఉత్పత్తి చేసుకోగలమని అభిప్రాయపడ్డారు. జిల్లాలో 60 వేల మంది రైతులు 10 ఎకరాల పొలం కలిగిన ఉన్నారని వారందరూ ఆయిల్ ఫామ్ సాగు పై దృష్టి సారించాలని, రైతు పంటల మార్పిడి పద్ధతిలో ఆయిల్ పామ్ ను చేర్చడం వల్ల వారికి స్థిరమైన ఆదాయం లభించవచ్చు అని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, తాహసిల్దార్ యూసఫ్ అలీ, ఎంపిడివో కృష్ణయ్య, హెచ్ఓ మహేశ్వరి, క్లస్టర్ అధికారి మహేష్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, నాయికులు సమి, మనోహర్ రెడ్డి, గణేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పై అవగాహన : ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పై మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ టీం ప్రతినిధులు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడిలు, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు, మురుగుదొడ్లు తడి చెత్త, పొడి చెత్త సేకరణ, కంపోస్టు ఎరువును తయారు చేస్తున్నారు. లేదా వాటిపై పరిశీలన చేస్తారని అధికారులు సన్నద్ధంగా వుండాలని ఎంపిడివో ఇసాక్ హుస్సేన్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్, మండల వైద్యాధికారి మంజుభార్గవి, ఎంఈవో రూస్సీరాణి, పీఆర్ ఎఈ దివ్య, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఈదునిసా, ఈసీ రవి, పంచాయతీ కార్యదర్శులు గణేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన స్నేహ ఫౌండేషన్



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు స్నేహ ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, స్నేహ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చారకొండ ఎంపీవోగా నారయణ



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో చారకొండ ఎంపీవోగా నారయణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీవో వెంకటేష్ బదిలి పై ఉప్పునుంతల ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు. ఉప్పునుంతలలో పనిచేస్తున్న ఎంపీవో నారయణ చారకొండకు బదిలిపై వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఈసందర్భంగా ఎంపీవో నారయణ పేర్కొన్నారు.

## మండల నూతన ఆర్ఐ గా శ్రీనివాస్ గౌడ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన గిర్దావరి (ఆర్ ఐ)గా శ్రీనివాస్ గౌడ్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఆర్ ఐ గా పనిచేసిన అమర్నాథ్ రెడ్డి మద్దూర్ మండలానికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో మద్దూర్ నుంచి బదిలీ పై కృష్ణ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్గా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తూ,రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## యువతి అదృశ్యం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** యువతి అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటూర్ గ్రామానికి చెందిన గుర్రం అఖిల(18) ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఇంటి వద్దని ఉంటున్నది.ఈనెల 1వ,తేదీ నుండి కనిపించడం లేదని,చుట్టుపక్కల వారిని అడిగిన ఆచూకీ దొరకలేదని,మా గ్రామానికి చెందిన సున్నాల ప్రవీణ్ పైన అనుమానం ఉందని అఖిల తల్లి సత్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రోగులకు మెరు గైన వైద్య సేవలు అందిస్తేనే ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం, భరోసా కలుగుతా యని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలో విస్తృతం గా పర్యటించి అర్బన్ హెల్త్ సెంటర్, అంగన్ వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలను తని ఖీ చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గల అర్బన్ హెల్త్ సెంటర్ కు వెళ్లి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అర్బన్ హెల్త్ సెంటర్ కు రోజు కు ఎంతమంది ఓపి (అవుట్ పేషంట్స్,), ఐ పీ (ఇన్ పేషం ట్స్) వస్తుంటారని అక్కడి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నర సింహారావు నగరిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి రికార్డులను, మందుల పంపిణీ రిజిస్టర్లను పరిశీలించారు.అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సెంటర్కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతు న్నాయని అడిగి తెలుసుకు న్నారు. అంగన్ వాడీ కేంద్రానికి వెళ్లి పట్టణంలోని ధూల్ పేటలో గల అంగన్వాడి కేంద్రానికి ఆకస్మికంగా వెళ్లిన అదనపు కలెక్టర్ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, బోధన తీరును పరిశీలించా రు. కేంద్రంలో మొత్తం ఎంత మంది చిన్నారులు ఉన్నారని అడిగి, చిన్నారుల ఎత్తు, బరు వు ను చూశారు. కేంద్రానికి వచ్చిన ఆట పరికరాలు, బోధనా పరికరాలతో పాటు బియ్యాన్ని,కేంద్రానికి సంబం ధించిన రికార్డులను పరిశీలించారు. ఉర్దూ పాఠశాలను మార్చాలని ఆదేశం దూల్ పేట లోని ఓ అద్దె భవ నంలో కొనసాగుతున్న హాజీ ఖాన్ పేట ఉర్దూ ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య( 25 మంది) ను బట్టి హాజీఖాన్ పేటలోని ఆ ఉర్దూ పాఠశాలను ధూల్ పేటలోని అద్దె భవనంలో గత కొన్నేళ్ళ నుంచి కొనసాగిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఆ భవనం కూలి పోయే స్థితికి చేరింది. బుధ వారం ఆ ఉర్దూ పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, వెంటనే ఆ ఉర్దూ పాఠశాలను కూరగాయల మార్కెట్ సమీపంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గల ప్రాథమిక పాఠశాలలోకి మార్చాలని ఎంఈఓ బాలాజీని ఆదేశించారు.

## ఇద్దరికీ కుట్టుకోతలేని వ్యాసెక్టమీ ఆపరేషన్ లు విజయవంతం. - మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్. రఘు.



**నాగర్కర్నూల్ రూరల్ మేజర్న్యూస్:** నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో బుధవారం పురుషులకు నిర్వహించిన కుటుంబ నియంత్రణ ఎలాంటి కుట్టు కోత లేకుండా సుశిక్షితులైన ప్రత్యేక వైద్య నిపుణలచే నో స్కాల్పెల్ వ్యాసెక్టమీ కుటుంబ నియంత్రణ జిల్లా కు చెందిన ఇద్దరికి ఆపరేషన్ నిర్వహించినట్లు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపరింటెంట్ ఆర్. రఘు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక వైద్య నిపుణులు రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి. హనుమంతరావు మాట్లాడుతూ వ్యాసెక్టమీ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పురుషులు చేసుకోవడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని, తన సంసార జీవితంలో యధావిధిగా కొనసాగించవచ్చని, సంసార దాంపత్యంలో ఇలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. కరీంనగర్, సిద్దిపేట్, నిజామాబాద్ ప్రాంతాలలో ఎక్కువగా పురుషులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకుంటారని అన్నారు. కుటుంబంలో భార్యకు సిజేరియన్ ఆపరేషన్ లు జరిగిన భర్త , భార్యకు ఫిట్స్ ,మూర్ఛ వ్యాధి , క్యాన్సర్ రోగం, ఇతర ఇబ్బందులు గల వారి భర్త తప్పనిసరిగా వ్యాసెక్టమీ ఆపరేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు.ఈ ప్రాంతంలో కూడా అవసరమైన వారు ఆపరేషన్ చేసుకొనుటకు ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ ప్రశాంత్,నర్సింగ్ ఆఫీసర్లు కె.ఆనంద్,పి. శోభారాణి, ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి హెల్ప్ డెస్క్ ఇన్చార్జి ఆరోగ్య కార్యకర్త టి.యాదగిరి, ఫార్మసిస్ట్ కే .గోవర్ధన్, ఆశా కార్యకర్త జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి**




**చారకొండ: మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు, ఉద్యోగ భద్రత కల్పించి ఈఎస్ఐ, ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి బాలస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 9న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపడ తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును పంచాయతీ కార్మిక యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఇసాక్ హుసేన్కు అందజేశారు. ఈసందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ కార్మికులు గత నాలుగు నెలల నుంచి వేతనాలు అందక ఆర్థికలతో అలమటిస్తు పనులు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. కేం ద్రంలో బీజేపీ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తరువాత కార్మికులు సాదించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి 29 చట్టాలను నాలుగు గోడలుగా విభజించి కార్మికులకు హక్కులు లేకుండా చేసిందని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు మధు. గ్రామ పంచాయతీ కార్మిక యూనియన్ మండల అధ్యక్షుడు గెల్వయ్య, కార్మిక యూనియన్ నాయకులు మల్లయ్య, ఎండి పురాన్, లక్ష్మయ్య లాలయ్య, రాములు, లింగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలి.. బి టి.ఎస్ .యుటి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పదవీవిరమణ అనంతర ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు, వెల్దండ హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు మసనం యాదగిరి ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో చావ రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించాల్సి వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. లేకుంటే పోరాటాలకు ఉపాధ్యాయ, ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రతినెల రూ 700 కోట్ల బకాయిలు విడుదల చేయాలని నిర్ణయించామని చెప్పారు. కానీ గత నెల 180 కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు . నిర్ణయించిన ప్రకారం బకాయిలు విడుదల చేయాలని, పిఆర్సీ అమలు గడువు దాటి రెండు సంవత్సరాలు గడిచినందున వెంటనే పిఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం ప్రమాదంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు . ఊరి బడిని కాపాడుకోవాల్సిన అవసరం సమాజానికి ఉందన్నారు. యాదగిరి లాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని నూతన ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పదవీరమైన పొందిన ఉపాధ్యాయుని పూలమాలవేసి శాలువాలతో సన్మానించారు ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ చిన్నయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా యూటీఎఫ్ పూర్వ అధ్యక్షులు ఎపి మల్లయ్య,జిల్లా కోశాధికారి బాల్ రాజ్,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నెహ్రూ ప్రసాద్,మండల విద్యాధికారి ఎస్. చంద్రుడు గారు, మండల అధ్యక్షులు శ్రీకాంత్, సీనియర్ బాధ్యులు ఆర్. లక్ష్మణ్, చంద్రశేఖర్, నీరటి జైపాల్, మండల కోశాధికారి కె. వెంకటయ్య పాల్గొన్నారు. రాజస్వ ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసులు, వి. అంజయ్య, కె. శ్రీనివాసులు, మండల పూర్వ అధ్యక్షుడు నాగభూషణం, మండల పూర్వ ప్రధాన కార్యదర్శి బి. రవి, పుష్పలత, గంగా భవాని, సాజిదా తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలుగా పూర్తికాని కల్వర్టు బ్రిడ్జి

### - ఉప్పునుంతల రోడ్డుకు వెళ్లే వాహనదారుల అవస్థలు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఉప్పునుంతల రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు బ్రిడ్జి గత ఆరు నెలలుగా పూర్తి కాకపోవడంతో అచ్చంపేట నుండి ఉప్పునుంతల రోడ్డు లో గల లింగోటం దేవదారికుంట ఉప్పునుంతల మండల కేంద్రానికి వెళ్లాలంటే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు నానా అవస్థలు పడుతున్నారు. కల్వర్టు బ్రిడ్జి నిర్మాణం కారణంగా వాహనాలను లీలా నగర్ వైపు మళ్ళించారు దీంతో మట్టి రోడ్డు గుంతలు ఏర్పడి రాత్రి కురిసిన వర్షానికి వాటిలో నీరు నిలిచి పోయింది. వాహనదారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్ట్ బ్రిడ్జిని త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్నారు.


## జూరాలలో రెండు నెలల పాటు చేపల వేట నిషేధం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జూరాల జలాశయంలో రెండు నెలల పాటు చేపల వేట నిషేదం ఉంచినట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి సయ్యద్ హతిక్ ఉర్ రహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు.చేపల వేట చేసే వివిధ గ్రామాల మత్స్యకారులు లైసెన్సుదారులకు రెండు నెలలపాటు చేపల వేట నిషేధాన్ని అమలు చేయాలని తెలిపారు. ఈ రెండు నెలల సమయంలో చేపలు తమ సంతతిని పెంచుకునే నిమిత్తం ప్రత్యుత్పత్తి చేస్తాయన్నారు. దీనిని ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు కోయిలకొండ మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**కోయిలకొండ మేజర్ న్యూస్:** కోయిలకొండ మండలంలో గురువారం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులు ప్రారంభించడం జరుగుతుందని జరుగుతుందని కాంగ్రెస్ అధ్యక్షులు వైవిధ్యాసాగర్ గౌడ్ తెలిపారు. ఉదయం 9 గంటలకు మణికొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసి ఇందిరమ్మ ఇంటి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా 10 గంటలకు మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. 11 గంటలకు కోయిలకొండ ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మండ్ల పత్రాలను పంపిణీ చేస్తానని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలో కేజీబీవి నూతన భవనాన్ని ఎంపీ డీకే .అరుణ తో కలిసి ప్రారంభిస్తారని తెలిపారు. మండలంలో ఉన్న అధికారులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## మధ్యాహ్న భోజనాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### - లెక్కల మాస్టర్‌గా మారిన కలెక్టర్ - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** లెక్కల మాస్టర్ గా మారిన కలెక్టర్ బాదావత్ సంతోష్ సిర్సవాడ పాఠశాలపై ఆకస్మిక తనిఖీ, విద్యను తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న, బుధవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధి తాడూరు మండలంలోని సిర్సవాడ జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు పాఠశాలలో నిర్వహణ, శుభ్రత, మధ్యాహ్న భోజన నాణ్యత వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రధానోపాధ్యాయులు, వంటగదిలో పనిచేసే సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణపై ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుందని, మధ్యాహ్న భోజనాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించాలని, జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అందించే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలను విద్యార్థులకు అందరికీ అందించారా లేదా అని విద్యార్థులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మమేకమై, వారితో స్వేచ్ఛగా మాట్లాడుతూ, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నలు వేయడం ద్వారా వారి అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ సేకరించారు. అనంతరం 10వ తరగతి లెక్కలు బోధించారు. వారితో లెక్కలు చేయించి సందేహాలు తీర్చారు. 10వ తరగతి విద్యార్థులకు లెక్కల పాఠం బోధించారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు లెక్కల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తు చేసుకుంటూ, పాఠాన్ని తాను నేరుగా బోధించారు. విద్యార్థులతో లెక్కలు చేయించి, వారి సందేహాలను చక్కగా నివృత్తి చేయడం చూసి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టర్ లెక్కలు చెప్పడం చూసి చాలా బాగుంది, మేము ఎప్పుడూ మర్చిపోము,అని కొందరు విద్యార్థులు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, రోగాల బారి నుంచి తమను తాము రక్షించుకోవడంలో అవసరమైన జాగ్రత్తలు పాఠశాలల్లోనే కాకుండా ఇంట్లో కూడా పాటించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.

## వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో అర్జీలు సత్వరం పరిష్కారం చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** వృద్దులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిలో అందిన అర్జీలు సంబంధిత అధికారులు సత్వరం పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. ప్రతినెలా మొదటి బుధవారం స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వయో వృద్ధులకు, దివ్యాంగులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఆమెపాల్గొని వృద్దులు, దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బుధవారం నిర్వహించిన ప్రజావాణిలో వృద్దులు,దివ్యాంగుల నుండి 19 అర్జీలు అందినట్లు తెలిపారు. గతనెల ప్రజావాణి సందర్భంగా వచ్చిన సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. గత ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన అర్జీలు పై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు వృద్దులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి లో వచ్చిన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.పెండింగ్ దరఖాస్తులు ఆయాశాఖల అధికారులు వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం గతంలో వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా నివేదికను వివరించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార, సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండు వైపులా బస్ షెల్టర్ నిర్మించాలని, స్థానిక పద్మావతీ కాలనీ ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయం ఇరుకుగా ఉందని, అక్కడి నుండి మార్చాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఆర్డీవో నర్సింహులు, అర్బన్ తహశీల్దార్ ఘన్సీరాం, ఆర్టీసీ డిఎం సుజాత, సీనియర్ సిటిజన్ ఫోరం ఉపాధ్యక్షుడు రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం,బాలయ్య, మనోహర్ రావు, కోటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను సందర్శించిన విద్యాశాఖ అధికారి



**కేటిదొడ్డి మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కేజీబీవీ యు.పి.ఎస్ గువ్వలదిన్నె తూర్పు తండా పూజారి తండా పాఠశాలలను కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు బుధవారం సందర్శించి పాఠశాలల ప్ర ధానోపాధ్యాయులను ఆయా పాఠశాలల్లో వసతుల గురించి మధ్యాహ్నం భోజనం వసతి గురించి విద్యార్థుల చదువుల పట్ల నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం పాఠశాలల విద్యార్థుల హాజరు శాతం పాఠశాలల మౌలిక వసతుల గురించి అదే విదంగా ఇంకా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు అందకపోతే ఉపాధ్యాయుల చర్యలు తీసుకొని పిల్లలకు పుస్తకాలు అందజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం ఆయా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన వంట గదులను తనిఖీ చేశారు వంట గదులు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు పిల్లలకు రుచికరమైన భోజనాలు పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ యుగంధర్ పాపయ్య శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350